క్లుప్తంగా

దిశ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలి



దిశ యాప్‌ను ఇన్‌స్టాల్ చేయిస్తున్న పోలీసులు

మంత్రాలయం రూరల్: స్మార్ట్ ఫోన్ వాడుతున్న ప్రతి మహిళ, యువతి తప్పకుండా దిశ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలని మంత్రాలయం ఎస్‌ఐ వేణుగోపాల్‌రాజు తెలిపారు. శనివారం 235 మంది మహిళలకు దిశయాప్‌ను ఇన్‌స్టాల్ చేయించారు. మహిళ సంరక్షణ లో భాగంగా ఏదైనా ఆపద సమయంలో ఎస్‌వోఎస్ బటన్ నొక్కితే స్థానిక పోలీసుల ద్వారా సహాయం అందుతుందని వివరించారు.

కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం

మండల కేంద్రానికి చెందిన పెద్దయ్య అనే వ్యక్తి కర్ణాటక రాష్ట్రం నుంచి 25 (90ఎంఎల్) కర్ణాటక మద్యం ప్యాకెట్లు తీసుకుని వస్తుండగా నాగలదిన్నె రహదారిలోని సుంకప్ప తాత దర్గా వద్ద అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ వేణుగోపాల్‌రాజు తెలిపారు.

లంగార్‌బావి వీధి కిటకిట!



స్టాపింగ్ గేటును దాటుతున్న ఓ ఆటో

ఆదోనిటౌన్ : పట్టణం నడిబొడ్డులో ఉన్న లంగారుబావి వీధి జనంతో కిటకిటలాడుతుంది. ఈ వీధిలో హోల్‌సేల్, రిటైల్ నిత్యావసర సరుకుల కిరాణాషాపులు ఉన్నాయి. ఆదోని డివిజన్‌లోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు సరుకుల కోసం ప్రతిరోజూ ఆదోనికి వస్తుంటారు. అయితే లంగారుబావి వీధిలో ట్రాఫిక్ దృష్ట్యా భారీ వాహనాలు రాకుండా స్టాపింగ్ గేట్‌ను ఏర్పాటు చేశారు. అయితే కొంతమంది నిబంధనలను ఉల్లంఘించి ఓవర్‌లోడ్‌తో వీధిలోకి ప్రవేశించి వ్యాపార లావాదేవీలు చేస్తున్నారు. దీంతో ట్రాఫిక్ సమస్య అధికమైంది. ట్రాఫిక్ పోలీసులు నిక్కచ్చితంగా వ్యవహరించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

ఆదోని డీఎస్పీగా శివనారాయణ



ఆదోని అర్బన్ : ఆదోని డీఎస్పీగా శివనారాయణను ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఉన్న డీఎస్పీ వినోద్ కుమార్ పులివెందులకు బదిలీ అయ్యారు. మూడు రోజుల క్రితం ఆయన స్థానంలో ఏఎస్పీ అదిరాజ్‌సంగ్‌రాణాను నియమించింది. ఆయన పదవీ బాధ్యతలు చేపట్టిన గంటలోపే ఉన్నతాధికారులు బదిలీ చేశారు. దీంతో ఆదోని డీఎస్పీ పోస్టు ఖాళీ ఏర్పడింది. శనివారం ప్రభుత్వం కర్నూలులో ఏసీబీ డీఎస్పీగా పనిచేస్తున్న శివనారాయణను ఆదోనికి బదిలీ చేశారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు సురక్షితం

కర్నూలు(హాస్పిటల్): ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు సురక్షితమని , కాన్పులు ఆసుపత్రుల్లో జరిగేలా చూడాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ బి.రామగిడ్డయ్య ఆదేశించారు. శనివారం ఇ.తాండ్రపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తప్పనిసరిగా కాన్పులు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పంచలింగాలలో జరుగుతున్న టీకాల కార్యక్రమాన్ని తనిఖీ చేశారు.

రికార్డులు సక్రమంగా నిర్వహించండి

హొళగుంద: గ్రామ సచివాలయాల్లో సిబ్బంది రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ సూచించారు. శనివారం సుళువాయి, బీజీ హళ్లి, హొళగుంద, వందవాగిలి, హెబ్బటం తదితర గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వన్ టైమ్ సెటిల్‌మెంట్‌తో రైతులు తమ పొలాలను నాన్ అగ్రికల్చర్‌గా మార్చు చేసుకోవడానికి పెట్టుకున్న దరఖాస్తులకు సంబంధించి ఆయా గ్రామాలను సందర్శించారు. దరఖాస్తులో పొందు పరిచిన రికార్డుల మేరకు పొలాలను పరిశీలించి తహసీల్దారు హుసేన్ సాహెబ్‌కు సలహాలు, సూచనాలిచ్చారు. హెబ్బటం గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి రికార్డులు, సిబ్బంది పని తీరు తదితర వాటి గురించి ఆరా తీశారు. రికార్డులు సక్రమంగా నిర్వహించక పోవడం పై సిబ్బందిని మందలించారు. ఆర్‌ఐ దినోజ్, సర్వేయర్ శ్రీనివాసులు, వీఆర్‌ఓలు ఉన్నారు.

రేషన్ బియ్యం స్వాధీనం

ఎమ్మిగనూరురూరల్: మండలంలోని కలుగొట్ల - ఎస్. నాగలాపురం గ్రామాల మధ్య శనివారం సాయంత్రం 230 బస్తాల రేషన్ బియ్యాన్ని రూరల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఐచర్ లారీలో గ్రామాల్లో కొనుగోలు చేసిన రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారనే సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి పట్టుబడిన బియ్యాన్ని రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రూరల్ పోలీసులు మాట్లాడుతూ బియ్యాన్ని రెవెన్యూ అధికారులకు అప్పగిస్తామని, కేసు విచారణ చేస్తున్నామని చెప్పారు.



స్వామివారి విగ్రహం ఊరేగింపులో పాల్గొన్న జంగమ వీరశైవులు,



మహిళలు, పురుషుల డోలు వాయిద్యాల దృశ్యం

భక్తి శ్రద్ధలతో బసవేశ్వర విగ్రహం ఊరేగింపు

ఆదోని అర్బన్ : పట్టణంలోని ఎమ్మిగనూరు బైపాస్ రోడ్డులో జగత్‌జ్యోతి విశ్వగురు శ్రీ బసవేశ్వర కాంస్య విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం వేడుకలు ఆదోని డివిజన్ జంగమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగాయి. సాయంత్రం ఎస్కేడీ కాలనీలో వెలిసిన మండిగిరి కల్లుమఠం నుంచి శ్రీ బసవేశ్వర విగ్రహం ఊరేగింపు ఎమ్మిగనూరు బైపాస్ రోడ్డు వరకు సాగింది. ఊరేగింపులో ప్రదర్శించిన డోలు, సన్నాయిలు, మహిళలు కోలాటాలు, నృత్యాలు అలరించారు. మహిళలు, పురుషులు డోలు వాయించడం చూపరులను ఆకట్టుకుంది. జై బసవేశ్వర అనే నామస్మరణంతో పట్టణం మారుమోగింది. ఆదివారం ఎమ్మిగనూరు బైపాస్ సర్కిల్ వద్ద శ్రీ బసవేశ్వర కాంస్య విగ్రహ ప్రతిష్ఠ శ్రీమద్‌కాశీ జ్ఞాన సింహాసనాధీశ్వర పరమపూజ్య శ్రీశ్రీశ్రీ1008 జగద్గురు చంద్రశేఖర శివాచార్యమహాస్వాములు చేతులమీదుగా జరుగుతుందని సంఘం అధ్యక్షుడు గురునాథయ్య, ప్రధాన కార్యదర్శి మహర్షి విజయ్‌కుమార్‌స్వామి తెలిపారు.

ఫుట్‌బాల్‌కు పూర్వ వైభవం తీసుకొద్దాం



క్రీడాకారులతో మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత, వైఎస్సార్‌సీపీ పట్టణ గౌరవాధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి

ఆదోని టౌన్ : ఒకప్పుడు ఆదోని అంటేనే ఫుట్‌బాల్ ఆటకు ప్రత్యేక గుర్తింపని, ఆదోని మున్సిపల్ క్రీడా మైదానంలో ఆల్ ఇండియా స్థాయి ఫుడ్‌బాల్ టోర్నమెంట్ జరిగేదని, ఫుడ్‌బాల్ టోర్నమెంట్ వల్ల పట్టణానికి చెందిన దాదాపు 15 మంది క్రీడాకారులు ఉన్నత హోదాలు, పదవుల్లో కొనసాగుతున్నారని వైఎస్సార్‌సీపీ పట్టణ గౌరవాధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి, ఫుడ్‌బాల్ టోర్నమెంట్ నిర్వాహకుడు శివారెడ్డి తెలిపారు. శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత చేతులమీదుగా టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఫుట్‌బాల్ టోర్నమెంట్, క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, యువ నాయకుడు మనోజ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. క్రీడాకారులు కూడా ఫుడ్‌బాల్ టోర్నమెంట్‌కు పూర్వ వైభవం తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఆదోని నియోజకవర్గంలో 53.17 శాతం ఉత్తీర్ణత

ఆదోని అర్బన్ : ఆదోని నియోజకవర్గంలో పది ఫలితాల్లో బాలికలదే పైచేయి సాధించారు. శనివారం వెలువడిన పది ఫలితాల్లో 53.17 శాతం ఉత్తీర్ణత సాధించారు. 2,385 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 1268 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 1032 మంది బాలురలో 432 మంది విద్యార్థులు పాసయ్యారు. 1313 మంది బాలికల్లో 836 మంది బాలికలు ఉత్తీర్ణత సాధించి బాలికలే పైచేయిగా నిలిచారు. మహాత్మాగాంధీ జ్యోతిరావుపూలే సంక్షేమ పాఠశాల విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా పెద్దహరివాణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 87 శాతం, స్థానిక అందర్‌పేట మున్సిపల్ ఉర్దూ బాలికల ఉన్నత పాఠశాలలో 83 శాతం, ఆరేకల్ ఏపీఎస్‌డబ్ల్యూఆర్ పాఠశాలలో 98.68 శాతం ఉత్తీర్ణత సాధించారు.

మంత్రాలయం రూరల్: మంత్రాలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 218 మంది విద్యార్థుల్లో 77 మంది పాసయ్యారు. మాధవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 94 మందికి గాను 30 మంది పాసయ్యారు. చిలకలడోణ కేజీబీవీలో 35 మందికి గాను 12 మంది పాసయ్యారు.

కోసిగి (మంత్రాలయం) : కోసిగి మండలంలో 14పాఠశాలల్లో 704మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 281మంది పాసై 37.54శాతం ఉత్తీర్ణత సాధించారు. కోసిగి బాలికల ఉన్నత పాఠశాలలో 111మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 65మంది పాసై 58.56శాతం ఉత్తీర్ణత సాధించారు.

పెద్దకడబూరు : మండలంలో 375మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 43శాతంతో 169మంది ఉత్తీర్ణత సాధించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 37.50శాతం ఉత్తీర్ణత సాధించారు. కేజీబీవీ పాఠశాల విద్యార్థులు 46.15శాతం , హెచ్‌మురవణి ఉన్నత పాఠశాల విద్యార్థులు 28.57శాతం, గవిగట్టు ఉన్నత పాఠశాల 26.32శాతం, ఏపీ మోడల్ పాఠశాల విద్యార్థులు 75.71శాతం ఉత్తీర్ణత సాధించారు. చిన్నతుంబళం ఉన్నత పాఠశాల విద్యార్థులు 40శాతం, కంబలదిన్నె ఉన్నత పాఠశాల విద్యార్థులు 48శాతం ఉత్తీర్ణత సాధించారు.

కౌతాళం: పదవ తరగతి పబ్లిక్ ఫలితాల్లో కౌతాళంలో మండలంలో విద్యార్థులు 59 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలం మొత్తంలో 772మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 452మంది ఉత్తీర్ణతను సాధించారు. మండల కేంద్రమైన కౌతాళంలోని జెడ్పీ పాఠశాలలో 153మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 101 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 66శాతం ఉత్తీర్ణత సాధించారు. హాల్వి గ్రామ జెడ్పీ పాఠశాలలో 106మంది పరీక్షలు రాయగా 54మంది ఉత్తీర్ణులయ్యారు. కస్తూర్బా పాఠశాలలో 34మంది విద్యార్థులకు గాను 25మంది ఉత్తీర్ణత సాధించారు. రౌడూరు, ఉప్పరహాల్ పాఠశాలల్లో 80శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. కుంటహాల్‌లో 57శాతం ఉత్తీర్ణత సాధించారు. బదినేహాల్ పాఠశాలలో 97మంది విద్యార్థులకు గాను 61మంది ఉత్తీర్ణత సాధించి 63శాతం విజయం నమోదు చేసుకున్నారు. ఏరిగేరి గ్రామ పాఠశాలలో 109మంది విద్యార్థులకు గాను 37 మంది ఉత్తీర్ణత సాధించారు.

6 వేల ఎకరాల్లో తోటల సాగుకు ప్రణాళిక



ఎరుకలచెర్వు గ్రామ సమీపంలో కూలీలతో మాట్లాడుతున్న డ్వామా పీడీ అమర్నాథరెడ్డి

కృష్ణగిరి: ఈ ఏడాది ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలో 6 వేల ఎకరాల్లో పండ్ల తోటలు సాగు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని డ్వామా పీడీ అమర్నాథరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని రామకృష్ణాపురం, ఎరుకలచెర్వు గ్రామాల్లో జరుగుతున్న మళ్లింపు కాల్వ పనులను, అవెన్యూ ప్లాంటేషన్, పండ్ల తోటలను శనివారం ఆయన పరిశీలించి కూలీలతో మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి రోజు లక్ష 20 వేల మంది ఉపాధి పనులకు వస్తున్నారన్నారు. కొన్ని రోజులుగా వర్షాలు పడటంతో కొంత మేర కూలీలు తగ్గారని, రోజుకు 1. 57లక్షల మందికి పనులు కల్పించేలా లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. కృష్ణగిరి మండలంలో 400 ఎకరాల్లో పండ్ల తోటల సాగుకు అవకాశం కల్పించాలని, ఐదు ఎకరాల్లోపు రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏపీఓలు అబ్దుల్‌షుకూర్, శ్రీనివాసులు, ఈసీ శేషిరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ హుసేన్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు సుభాష్, పరుశరాముడు, కుమార్ ఉన్నారు.

ఘనంగా శ్రీ సద్గురు అల్లీపీరాసాహెబ్ ఉరుసు



ప్రార్థనలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ప్రవచనాలు ఆలకిస్తున్న భక్తులు

ఎమ్మిగనూరురూరల్: మండలంలోని గుడేకల్ గ్రామంలో వెలసిన సద్గురు అల్లీపీరా సాహెబ్ స్వామి ఉరుసు శనివారం ఘనంగా జరిగింది. శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు స్వామి ప్రవచనాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఉదయం పీఠాధిపతి దర్గా ట్రస్ట్ ప్రెసిడెంట్ గురు హాజీహుసేన్ సాహెబ్ పీరా స్వామి ఇంటి నుంచి గంధంను ఉరేగింపుగా దర్గాకు చేర్చారు. అనంతరం మొక్కులు తీర్చుకునేందుకు భక్తులు పోటీపడ్డారు. పూజల్లో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు జగన్ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. రూరల్ ఎస్‌ఐ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్త్ ఏర్పాటు చేశారు. మండల ఉపాధ్యక్షుడు పోలయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహమ్మద్, టౌన్ బ్యాంక్ చైర్మన్ రాజశేఖర్, జిల్లా వక్ఫ్ బోర్డు ఉపాధ్యక్షుడు రియాజ్, కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు షబ్బీర్, భాస్కర్ ఉన్నారు.

ఉచితంగా జొన్నలు పంపిణీ



రేషన్ కార్డుదారులకు జొన్నలను పంపిణీ చేస్తున్న తహసీల్దార్ వెంకటలక్ష్మి

ఆదోని రూరల్ : పట్టణంలోని ఇందిరానగర్‌లో రేషన్ కార్డుదారులకు జొన్నల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం తహసీల్దార్ వెంకటలక్ష్మి ప్రారంభించారు. 20 కేజీల కార్డుదారులకు కేజీ బియ్యం తగ్గించి కేజీ జొన్నలను అందజేస్తున్నట్లు తహసీల్దార్ చెప్పారు. ప్రతిఒక్క కార్డుదారుడికి జొన్నలు అందేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ వలీబాషా, ఎంఎల్‌ఎస్ పాయింట్ ఇన్‌చార్జ్ మునివేలు, వీఆర్వోలు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఆదోని టౌన్: ప్రతినెలా రేషన్‌ను ట్రక్కుల ద్వారా ఇంటి వద్దకే వెళ్లి ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. అయితే ఈనెల బియ్యంతో పాటు కిలో జొన్నలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. ఉచిత జొన్నల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ఆదోనిలో ట్రక్కుల నిర్వాహకులు ప్రారంభించారు. కొన్ని వార్డుల్లో వార్డుల కౌన్సిలర్లు, వార్డుల ఇన్‌చార్జ్‌ల చేతులమీదుగా పంపిణీ చేశారు. ఉచితంగా జొన్నలను పంపిణీ చేయడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ముగ్గురిపై వేధింపుల కేసు నమోదు

ఆదోని రూరల్ : మండలంలోని బల్లేకల్ గ్రామానికి చెందిన వివాహిత నరసమ్మను పాండవగల్‌కు చెందిన భర్త ఈరన్నతోపాటు అత్త లక్ష్మి, మామ రామాంజనేయులు వేధించడంతో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు పెద్దతుంబళం ఎస్‌ఐ రమేష్‌బాబు శనివారం విలేకరులకు తెలిపారు. బల్లేకల్‌కు చెందిన మూకయ్య, గిడ్డమ్మల దంపతుల కుమార్తె నరసమ్మను పాండవగల్‌కు చెందిన బోయ రామాంజనేయులు, లక్ష్మి దంపతుల పెద్ద కుమారుడు ఈరన్నతో మూడేళ్ల క్రితం వివాహం చేశారు. ఏడాది వరకు కాపురం సజావుగా సాగింది. ఆ తర్వాత తరుచూ భార్య నరసమ్మపై భర్త, అత్తమామలు గొడవకు దిగడం, అనుమానించడం, వేధిస్తూ వస్తున్నారన్నారు. ఈ నెల 2వ తేదీన భర్త ఊరు పాండవగల్‌లో నరసమ్మ తల్లిదండ్రులు మూకయ్య, గిడ్డమ్మతో మాట్లాడుతుండగా భర్త ఈరన్న వారిపై దాడి చేశాడు. గాయాలపాలైన వారిని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. నరసమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ చెప్పారు.

కర్ణాటక మద్యం విక్రేత అరెస్ట్

ఆదోని రూరల్ : మండలంలోని పెద్దహరివాణం గ్రామానికి బోయ తలారి హనుమంతు అనే వ్యక్తి తన ఇంటి వద్ద అక్రమంగా కర్ణాటక మద్యం అమ్ముతుండగా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఇస్వీ హెడ్‌కానిస్టేబుల్ బషీర్‌అహ్మద్ శనివారం విలేకరులకు తెలిపారు. బోయ తలారి హనుమంతు ఇంటి వద్ద 96 90 ఎం.ఎల్. పరిమాణం ఓసీ టెట్రా ప్యాకెట్లను అమ్ముతుండగా పక్కా సమాచారం ప్రకారం పట్టుకోవడం జరిగిందన్నారు.

ఎన్‌జీవోస్ కాలనీలో లో ఓల్టేజీ సమస్య

ఆదోని టౌన్ : పట్టణంలోని ఎన్‌జీవోస్ కాలనీలో అధికారుల నిర్లక్ష్యంతో విద్యుత్ సమస్య వేధిస్తోంది. ట్రాన్స్‌ఫార్మర్‌లో రాంగ్ కనెక్షన్ ఇవ్వడంతో ఆ ప్రాంతంలోని దాదాపు 30 ఇళ్లల్లో ఫ్యాన్లు, టీవీలు, ట్యూబ్‌లైట్లు కాలిపోయినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్‌లో మంటలు వ్యాపిస్తున్నాయని, మరమ్మతులు చేయాలని వారం రోజులుగా విద్యుత్‌శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా నిర్లక్ష్యంగా చేశారని, ఫలితంగా లైట్లు కాలిపోయాయని బాధితులు రాజేష్, లక్ష్మికాంత్, సుజాత ఆరోపించారు. అధికారులు నిర్లక్ష్యం వీడి విద్యుత్ సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఆర్డీటీ సెట్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఆలూరు రూరల్: ప్రభుత్వ పాఠశాలలో చదివి ఐదువందలకు పైగా మార్కులు సాధించిన విద్యార్థులు ఆర్డీటీ సెట్‌కు దరఖాస్తు చేసుకోవాలని ఆర్డీటీ ఏరియా కో-ఆర్డినేటర్ హనుమంతప్ప శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆలూరు ఆర్డీటీ పరిధిలోనున్న ఆలూరు, చిప్పగిరి, హాలహర్వి, హొళగుంద మండలాల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులైన విద్యార్థులు సోమవారం 10వ తరగతి మార్కులిస్టు, ఆధార్ కార్డు, రేషన్ కార్డుతో ఆలూరులోని ఆర్డీటీ కార్యాలయంలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆర్డీటీ సెట్‌లో ఉత్తీర్ణులైన వారికి సంస్థ తరపున ఆరేళ్ల పాటు చదువులకయ్యే ఖర్చులను భరిస్తారని పేర్కొన్నారు.

బుడుములదొడ్డిలో ప్రత్యేక పూజలు

కౌతాళం: మండలంలోని ఆంజనేయ స్వామి దేవాలయాలు శనివారం భక్తులతో కిటకిటలాడాయి. ముఖ్యంగా మండల పరిధిలోని సుళేకేరి గ్రామా శివారు ప్రాంతంలో వెలసిన బుడుములదొడ్డి ఆంజనేయస్వామి దేవాలయంలో, అగసలదిన్నె, ఏరిగేరి పులిగట్టు ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. తెల్లవారుజామున 5 గంటలకు అర్చకులు వాయుపుత్రుడికి సుప్రభాతసేవ, మహా మంగళహారతి, ఆకుపూజ, పంచామృతాభిషేకం తదితర ప్రత్యేక పూజలను చేపట్టారు.

నాటుసారా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

ఆదోని టౌన్ : అక్రమంగా నాటుసారా తరలిస్తున్న నేనావత్ లోకేష్ అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఆదోని వన్‌టౌన్ సీఐ విక్రమసింహా శనివారం విలేకరులకు తెలిపారు. పట్టణంలోని తిమ్మారెడ్డి బస్టాండు నుంచి అమరావతి నగర్ వైపు వెళ్లే రహదారిలో వాహనాల తనిఖీ చేస్తుండగా పత్తికొండ మండలం జేఎం తండా గ్రామానికి చెందిన నేనావత్ లోకేష్ అనే వ్యక్తి ఏపీ21ఏడబ్ల్యూ 7943 నంబర్ బజాజ్ డిస్కవర్ మోటార్ సైకిల్‌పై తరలిస్తుండగా పట్టుకోవడం జరిగిందన్నారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు చెప్పారు. ఎవరైనా అక్రమంగా నాటుసారా తయారు చేసినా, అమ్మినా, సరఫరా చేసినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీలో వన్‌టౌన్ పోలీసు సిబ్బంది హాజీబాషా, రంగస్వామి, సుధీర్, మునిస్వామి పాల్గొన్నారు.





శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ నం.72,

ఫ్లవర్ బజార్, ఆదోని - 518301, కర్నూలు జిల్లా.

వేలము/అమ్మకము ప్రకటన

ఇందుమూలంగా యావన్మంది జనులకు తెలియజేయడమేమనగా సెక్షన్ 13(2) సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 MTL No. 200218610005041 కె.వినోద్‌కుమార్ తండ్రి కె.విట్టా రావుకు చెందిన (1). ఇ.నెం. 23/189/1 సర్వే నెంబర్.65, వెంగలాపురం, కార్వాన్ పేట్ ఉండే చోటు ఆదోని. ఉన్న ఇంటిని శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ వారిచే బహిరంగ వేలములో అమ్మబడును.

వేలం తేది: 13-06-2023 మంగళవారము, సమయం : 11.00 A.M.
రిజర్వు ధర రూ. 7,50,000/-
వేలము నిర్వహించే స్థలము : బ్యాంకు అంతస్తులో..
వివరములకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 08512-252922, 9985073898, C.E.O. No. : 9849360555

ఆస్తి కొలతలు : మరియు చెక్కుబంది

Bounded by : D.No. 23/189/1 Karvan Pet Adoni.

On East : Rastha — On West : Bannuru Dubbanna House
On North : D.Nagappa, Muneppa House — On South : Hill rock rasta

Measurements :
Part-I. East-West 22.0", North to South : 14-0", and Area : 308.00 Sq. ft or 34.22 sq.yd or 0.70 cents,
Part-II. East-West 7.0", North to South : 14-0", and Area : 98.00 Sq. ft or 10.88 sq.yd or 0.22 cents,
Part-III. East-West 4.0", North to South : 3-0", and Area : 12.00 Sq. ft or 1.33 sq.yd or 0.02 cents
Total Area: 418.00 Sq. ft or 46.43 sq. yd or 0.94 Cents.
Plinth Area : East-West: 29-0, North to South: 14.0" and Area 406.00 Sq.fts

వేలం / అమ్మకం నియమ నిబంధనలు :

1. పైన తెలిపిన తనఖా పెట్టిన కొనుగోలు కోసం శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్, ఆదోని. కర్నూలు జిల్లాలో తేది: 13/06/2023 ఉదయం 10 గంటల్లోగా సీల్డ్ కొటేషన్లు కోరబడుచున్నవి. కొటేషన్ పారాలు శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ మెయిన్ బ్రాంచిలో లభిస్తాయి.
2. సీల్డ్ కొటేషన్స్ తెరచిన తరువాత వాటిలో రిజర్వుధర కన్న ఎక్కువ ఉన్నచో అక్కడి నుండి వేలం పాట ప్రారంభించబడును. మరియు రిజర్వు ధర కన్నా తక్కువ ఉన్నచో మరియు రిజర్వు ధరతో వేలంపాట ప్రారంభించబడును.
3. వేలంలో పాల్గొనేందుకు ఆసక్తి గల బిడ్డర్లు పై తెలిపిన రిజర్వు ధరలో రూ. 25,000/- (అక్షరాల ఇరవై యిదు వేల రూపాయలు) తిరిగి చెల్లించబడే డిపాజిట్ (బయాన) ను శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్, నం.72, ఆదోని వారి పేరున చెల్లించబడేలా తీసిన పేఆర్డర్/ డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో చెల్లించాలి.
4. అత్యధిక అమ్మకం ధరను ఆఫర్ చేసిన కృతార్థుడైన బిడ్డరు బిడ్ మొత్తములో 25% మొత్తం (బయానాతో సహా) అదే రోజున చెల్లించాలి. మరియు మిగిలిన బిడ్ మొత్తమును 15 రోజులలోగా శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్, నం.72 పేరున పే ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించాలి. లేని యెడల డిపాజిట్ చేసిన పూర్తి మొత్తం జప్తు చేసుకోబడును. మరియు ఆస్తి తిరిగి విక్రయించబడును. మరియు తరువాత అది తదుపరి విక్రయించబడితే ఆస్తి లేదా అందులోని మొత్తంలోని ఏదేని భాగానికి సంబంధించి విఫలమైన కొనుగోలుదారు అన్ని క్లైములను కోల్పోతారు.
5. సెక్యూర్డ్ క్రెడిటార్‌చే అమ్మకం నిర్ధారించబడిన మీదట మరియు చెల్లింపు నిబంధనలు పాటించినట్లయితే అమ్మకపు అధికారములు వినియోగించుకునే అధీకృత అధికారి SARFAESI చట్టంకు అనుబంధంగా V లో ఇచ్చిన విధానంలో కొనుగోలుదారు పేరున స్థిరాస్తి అమ్మకపు సర్టిఫికెట్‌ను జారీ చేస్తారు.
6. ఆస్తి **"ఎక్కడ ఉన్నది అక్కడ మరియు ఎలా ఉన్నది అలా"** పద్ధతిన మరియు చట్టం SARFAESI 2002లో నిర్దేశించిన నిబంధనలకు లోబడి విక్రయించబడును. అన్ని పన్నులు మెయిన్‌టెనెన్స్ చార్జీలు, ఆస్తి పన్నులు, విద్యుత్ బిల్లులు వంటి మొత్తాలను కృతార్థుడైన బిడ్డరు మాత్రమే భరించాలి.
7. పైన పేర్కొన్న ఆస్తి "రిజర్వు ధర కంటే తక్కువగా విక్రయించబడదు.
8. ఎట్టి కారణాలు తెలియచేయకుండా అధీకృత అధికారి బిడ్/ కొటేషన్‌ను అంగీకరించవచ్చును/ తిరస్కరించవచ్చును లేదా పైన పేర్కొన్న ఆస్తి వేలమును వాయిదా వేయవచ్చును/ రద్దు చేయవచ్చును.
9. కృతార్థుడైన బిడ్డరు కన్వేయన్స్ రిజిస్ట్రేషన్ ఫీజు స్టాంప్ డ్యూటీ మొదలగువాటి కొరకు వర్తించు విధంగా చెల్లించదగు ఛార్జీలన్నింటిని భరించాలి.
10. ఆస్తుల తనిఖీలు మరియు ఇతర వివరములకు ఆఫీసు వేళలో దయచేసి సంప్రదించండి. 08512-252922. 9985073898, సి.ఇ.ఓ - 9849360555.
11. హెచ్చుపాటదారు పేర అమ్మకం సర్టిఫికేట్ వాస్తవ రిజిస్ట్రేషన్‌కు ముందు రుణగ్రహీత బ్యాంకుకు చెల్లించవలసిన రుణాలు (బ్యాంకుకు అయిన అన్ని ఖర్చులతో కలిపి) చెల్లిస్తే వేలము రద్దు చేయబడుతుంది. హెచ్చు పాటదారు చెల్లించిన మొత్తం తిరిగి ఇవ్వబడుతుంది. వేలానికి అనుగుణంగా హెచ్చు పాటదారు డిపాజిట్ చేసిన మొత్తంపై వడ్డీ చెల్లించబడదు.

తేది: 06-05-2023, స్థలము : ఆదోని / సం/- అధీకృత అధికారి



శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ నం.72,

ఫ్లవర్ బజార్, ఆదోని - 518301, కర్నూలు జిల్లా.

వేలము/అమ్మకము ప్రకటన

ఇందుమూలంగా యావన్మంది జనులకు తెలియజేయడమేమనగా సెక్షన్ 13(2) సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 OD No. 200260011000151 కె.శివశంకర్ రెడ్డి తండ్రి కె.హరీష్ చంద్రరెడ్డికు చెందిన ఓపెన్ ప్లాట్ నెం.6, సర్వే నెంబర్ 475/బి మండిగిరి గ్రామ పంచాయతీ, ఆదోని, రాయచోటి సుబ్బయ్య కాలనీ, ఆదోని. ఉన్న ప్లాట్ నీ శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ వారిచే బహిరంగ వేలములో అమ్మబడును.

వేలం తేది: 16-06-2023 శుక్రవారము, సమయం : 11.00 A.M.
రిజర్వు ధర రూ. 30,00,000/-
వేలము నిర్వహించే స్థలము : బ్యాంకు అంతస్తులో..
వివరములకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 08512-252922, 9985073898, C.E.O. No. : 9849360555

ఆస్తి కొలతలు : మరియు చెక్కుబంది

Bounded by : D.No. 23/189/1 Karvan Pet Adoni.

On East : Road, — On West : Raichooti Subbaiah Colony
On North : Plot No. 5 — On South : Plot No. 7

Measurements :
East-West (North): 60.0", — East - West (South) 60-0"
North to South (East) 38-0", — North to South (West) : 36-0"
Area 2220.00 Sq.fts or 246.66 Sq. Yards
This Plot is located in 1st Ward Mandigiri

వేలం / అమ్మకం నియమ నిబంధనలు :

1. పైన తెలిపిన తనఖా పెట్టిన కొనుగోలు కోసం శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్, ఆదోని. కర్నూలు జిల్లాలో తేది: 16/06/2023 ఉదయం 10 గంటల్లోగా సీల్డ్ కొటేషన్లు కోరబడుచున్నవి. కొటేషన్ ఫారాలు శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ మెయిన్ బ్రాంచిలో లభిస్తాయి.
2. సీల్డ్ కొటేషన్స్ తెరచిన తరువాత వాటిలో రిజర్వుధర కన్న ఎక్కువ ఉన్నచో అక్కడి నుండి వేలం పాట ప్రారంభించబడును. మరియు రిజర్వు ధర కన్నా తక్కువ ఉన్నచో మరియు రిజర్వు ధరతో వేలంపాట ప్రారంభించబడును.
3. వేలంలో పాల్గొనేందుకు ఆసక్తి గల బిడ్డర్లు పై తెలిపిన రిజర్వు ధరలో రూ. 25,000/- (అక్షరాల ఇరవై యిదు వేల రూపాయలు) తిరిగి చెల్లించబడే డిపాజిట్ (బయాన) ను శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్, నం.72, ఆదోని వారి పేరున చెల్లించబడేలా తీసిన పేఆర్డర్/ డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో చెల్లించాలి.
4. అత్యధిక అమ్మకం ధరను ఆఫర్ చేసిన కృతార్థుడైన బిడ్డరు బిడ్ మొత్తములో 25% మొత్తం (బయానాతో సహా) అదే రోజున చెల్లించాలి. మరియు మిగిలిన బిడ్ మొత్తమును 15 రోజులలోగా శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్, నం.72 పేరున పే ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించాలి. లేని యెడల డిపాజిట్ చేసిన పూర్తి మొత్తం జప్తు చేసుకోబడును. మరియు ఆస్తి తిరిగి విక్రయించబడును. మరియు తరువాత అది తదుపరి విక్రయించబడితే ఆస్తి లేదా అందులోని మొత్తంలోని ఏదేని భాగానికి సంబంధించి విఫలమైన కొనుగోలుదారు అన్ని క్లైములను కోల్పోతారు.
5. సెక్యూర్డ్ క్రెడిటార్‌చే అమ్మకం నిర్ధారించబడిన మీదట మరియు చెల్లింపు నిబంధనలు పాటించినట్లయితే అమ్మకపు అధికారములు వినియోగించుకునే అధీకృత అధికారి SARFAESI చట్టంకు అనుబంధంగా V లో ఇచ్చిన విదానంలో కొనుగోలుదారు పేరున స్థిరాస్తి అమ్మకపు సర్టిఫికెట్‌ను జారీ చేస్తారు.
6. ఆస్తి **"ఎక్కడ ఉన్నది అక్కడ మరియు ఎలా ఉన్నది అలా"** పద్ధతిన మరియు చట్టం SARFAESI 2002లో నిర్దేశించిన నిబంధనలకు లోబడి విక్రయించబడును. అన్ని పన్నులు మెయిన్‌టెనెన్స్ చార్జీలు, ఆస్తి పన్నులు, విద్యుత్ బిల్లులు వంటి మొత్తాలను కృతార్థుడైన బిడ్డరు మాత్రమే భరించాలి.
7. పైన పేర్కొన్న ఆస్తి "రిజర్వు ధర కంటే తక్కువగా విక్రయించబడదు.
8. ఎట్టి కారణాలు తెలియచేయకుండా అధీకృత అధికారి బిడ్/ కొటేషన్‌ను అంగీకరించవచ్చును/ తిరస్కరించవచ్చును లేదా పైన పేర్కొన్న ఆస్తి వేలమును వాయిదా వేయవచ్చును/ రద్దు చేయవచ్చును.
9. కృతార్థుడైన బిడ్డరు కన్వేయన్స్ రిజిస్ట్రేషన్ ఫీజు స్టాంప్ డ్యూటీ మొదలగువాటి కొరకు వర్తించు విధంగా చెల్లించదగు ఛార్జీలన్నింటిని భరించాలి.
10. అస్తుల తనిఖీలు మరియు ఇతర వివరములకు ఆఫీసు వేళలో దయచేసి సంప్రదించండి. 08512-252922. 9985073898, సి.ఇ.ఓ - 9849360555.
11. హెచ్చుపాటదారు పేర అమ్మకం సర్టిఫికేట్ వాస్తవ రిజిస్ట్రేషన్‌కు ముందు రుణగ్రహీత బ్యాంకుకు చెల్లించవలసిన రుణాలు (బ్యాంకుకు అయిన అన్ని ఖర్చులతో కలిపి) చెల్లిస్తే వేలము రద్దు చేయబడుతుంది. హెచ్చు పాటదారు చెల్లించిన మొత్తం తిరిగి ఇవ్వబడుతుంది. వేలానికి అనుగుణంగా హెచ్చు పాటదారు డిపాజిట్ చేసిన మొత్తంపై వడ్డీ చెల్లించబడదు.

తేది: 06-05-2023, స్థలము : ఆదోని / సం/- అధీకృత అధికారి